# పాఠము 12: అబద్ధ బోధకులతో వ్యవహరించుట

## A. యేసు అనుచరులుగా అంతర్గత పోరాటములు

1. 2 కొరింథీయులకు 10:3-5 ఈ వచనములలో పౌలు ఏ విధమైన పోరాటమును సూచించుచున్నాడు?
2. రోములోని క్రైస్తవులకు వ్రాసిన తన పత్రికలో ఈ అంతర్గత పోరాటమును పౌలు ఏ విధముగా వివరించెను? రోమీయులకు 7:15-25
3. ప్రతి ఆలోచనను క్రీస్తుకు విధేయతకు లోబడునట్లు చెరపట్టవచ్చుననే వాగ్దానమును గూర్చి మీ స్పందన ఏమిటి?
4. యేసు అనుచరునిగా మీరు అంతర్గత పోరాటమును ఎదుర్కొన్న సమయమును పంచుకొనుడి.
5. 1 కొరింథీయులకు 10:13లో నమోదు చేయబడిన పౌలు సాక్ష్యములో మీకు ఏ ప్రోత్సాహము కనబడుచున్నది?
6. యేసు అనుచరులు అంతర్గత పోరాటములను ఒంటరిగా ఎదుర్కొనరని మనకు జ్ఞాపకము చేయు లేఖనములలోని మరే ఇతర వాగ్దానములు కలవు?

## B. యేసు అనుచరులుగా బాహ్య పోరాటములు

1. కొరింథులోని క్రైస్తవులతో తన వ్యవహారములో పౌలు ఎటువంటి బాహ్య పోరాటములను అనుభవించెను?
   a. వ్యక్తిగత దాడులు: 2 కొరింథీయులకు 10:10
   b. అబద్ధ బోధకులు: 2 కొరింథీయులకు 11:3-4,13-15
2. ఎవరైనా మిమ్మల్ని శారీరకముగా గాని మాటలతో గాని దాడి చేసినప్పుడు సహజమైన మానవ స్పందన ఏమిటి?
3. తన శత్రువులు తనపై మాటలతో దాడి చేసినప్పుడు యేసు ఏ విధముగా స్పందించెను? మార్కు 15:16-20,29-32
4. అబద్ధ బోధకులతో వ్యవహరించుటను గూర్చి యేసు ఏ సలహా ఇచ్చెను? మత్తయి 7:15-20, 24:24-26
5. అబద్ధ బోధకులను ఎదుర్కొనునప్పుడు యేసు ధైర్యముగా మరియు స్పష్టముగా వ్యవహరించిన ఒక సందర్భమును పంచుకొనుడి. మత్తయి 23:27-33, యోహాను 2:13-17, మొదలైనవి.
6. యేసు ఒక అబద్ధ బోధకుని ప్రేమతో ఎదుర్కొని, పశ్చాత్తాపపడుటకు అతనికి అవకాశం ఇచ్చిన ఒక సందర్భమును పంచుకొనుడి.
7. అబద్ధ బోధకులతో వ్యవహరించుటను గూర్చి పౌలు ఏ సలహా ఇచ్చెను? 1 తిమోతికి 6:3-5
8. అబద్ధ బోధకులను ఎప్పుడు పట్టించుకోకూడదో, ఎప్పుడు వారిమీద ధైర్యముగా మాట్లాడవలెనో మనము ఏ విధముగా తెలిసికొనగలము?

## C. ప్రభువులో మన బలమును కనుగొనుట

1. మన పోరాటములు అంతర్గతమైనవైనా బాహ్యమైనవైనా, మన బలమును విజయమును ప్రభువైన యేసుక్రీస్తులో కనుగొనగలమని లేఖనములలోని ఏ వాగ్దానములు మనకు జ్ఞాపకము చేయుచున్నవి? ఎఫెసీయులకు 6:10-12, మొదలైనవి.
2. 2 కొరింథీయులకు 11:24-27లో నమోదు చేయబడిన పౌలు సాక్ష్యము నుండి మనము ఏ పాఠమును నేర్చుకొనగలము?
3. ప్రభువునందు సంపూర్ణముగా విశ్వసించవలసిన తన అవసరమును పౌలుకు నిరంతరము జ్ఞాపకము చేసిన ఏ శోధన ఉండెను? 2 కొరింథీయులకు 12:7-10
4. యేసు అనుచరునిగా మీ ప్రయాణములో, దినదినము ప్రభువులో మీ బలమును కనుగొనవలసిన మీ అవసరమును మీకు జ్ఞాపకము చేసిన అనుభవములు ఏవి?
5. మీరు ప్రభువులో బలమును కనుగొన్న ఒక సమయమును పంచుకొనుడి.